విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



నారాయణ ఇంజనీరింగ్ కాలేజ్‌లో విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ జరపాలి

- ఆంధ్ర ప్రదేశ్ పేరెంట్స్ అసోసియేషన్ డిమాండు

విశాలాంధ్ర- బ్యూరో- నెల్లూరు: గూడూరు నారాయణ ఇంజనీరింగ్ కాలేజ్ లో అనుమానాస్పద స్థితిలో విద్యార్థి మృతి సమగ్ర విచారణ జరపాలని ఆంధ్రప్రదేశ్ పేరెంట్స్ అసోసియేషన్ ఆదివారం డిమాండు చేసింది. నిన్న నారాయణ కాలేజి హాస్టల్లో ఫ్యాన్ కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ధరణేశ్వర్ రెడ్డిది ఆత్మహత్య కాదని హత్య చేసి ఆత్మహత్య గా చిత్రీకరించారని మృతుని కుటుంబ సభ్యులు అనుమానం ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. విద్యార్థిని ఫీజుల విషయంలో యాజమాన్యం వేధించినట్లు, దీనికి సంబంధించి సిసి కెమెరాలలో కూడా నమోదైన విషయంపై ఉన్నత స్థాయి విచారణ జరపాలని కోరారు. హాస్టల్ లో విద్యార్థి ఉరి వేసుకున్నాడని యాజమాన్యం చెబుతోందని, పోలీసులు, ఊరి నుండి విద్యార్థి వాళ్ళ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల సమక్షంలో వారు వచ్చేవరకు వుంచకుండా కిందకు దించేయడం, విద్యార్థి కుటుంబ కలహాలతో మరణించినట్టు పోలీసులు పేర్కొనడం తో విద్యార్థి తల్లిదండ్రులు తమ కొడుకు ఎంతో సౌమ్యుడని కుటుంబ కలహాలేమీ లేవని , విద్యార్థి ని కొందరు వేధించినట్టు కూడా తల్లి తండ్రులు ఆరోపిస్తున్నారన్నారు. పలు అనుమానాలు ఆరోపణల నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని పారదర్శకం గా విచారణ చేయాలని, ఘటనకు విద్యార్థి మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లి తండ్రులకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. వెంటనే దీనిపై సమగ్ర దర్యాప్తు చేసి విద్యార్థి మృతికి గల కారణాలను బహిర్గతం చేసి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులలో మళ్లీ ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

వైభవంగా స్నపన తిరుమంజనం

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలం లోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన, పెంచలకోనలో వెలసి న పెనుశిల లక్ష్మీ నరసిం హ స్వామి వారి దేవస్థానంలో మాఘ పౌర్ణమి సందర్భంగా శనివారం అంకురార్పణ ఆదివా రం ఉదయం 8.30 లకు స్నపన తిరు మంజనం సాయంత్రం 4గంటలకు పుష్పయాగం ఆలయ ప్రధాన అర్చకు లు,వేదపండితుల మంత్రోచ్చార ణ లతో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయ కర్తలగా మద్దిశెట్టి చిరంజీవి ధర్మ పత్ని దేవసేన గార్లు గోనుపల్లి వారు నిర్వహించారు. వీరికి ఆల య వేదపండితులు వేదాశీర్వచనం జరిపించారు. ఈ కార్యక్రమాలు అన్ని ఆలయ పాలకవర్గ చైర్మన్ చెన్ను. తిరు పాల్ రెడ్డి, ఆలయ అసిస్టెం ట్ కమిషనర్, కార్య నిర్వహణ అధికారి కె.జనార్ధన రెడ్డిల ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించారు.

కాంట్రాక్టు అధ్యాపకుల సమస్య పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్: నెల్లూరు నగరంలోని డి కె డబ్ల్యూ జూనియర్ కళాశాలలో తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్సీ గా అధ్యాపకుల సమస్యల పరిష్కారమే ధ్యే యంగా పనిచేస్తానని చంద్రశేఖర్ రెడ్డి చెప్పారు. అనంతరం కాంట్రాక్టు అధ్యాపకులు చంద్రశేఖర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. తాము ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న 12 నెలల వేతనాలకు సంబంధించి జీ ఓ విడుదల విష యం లో కృషి చేసి..ప్రభుత్వానికి మా సమస్యలు లు తెలియజేసి ఒకే రోజు జీ ఓ ప్రొసీడింగ్స్ ను ప్రభుత్వం నుంచి విడుదల చేయించడం పై హర్షం వ్యక్తం చేస్తూ.. చంద్రశేఖర్ రెడ్డిని గజమాలతో సన్మానించారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో చంద్రశేఖర్ రెడ్డిని ఎమ్మెల్సీ గా గెలిపించుకుంటామని అధ్యాపకులు తెలియజేశారు.

మహిళాభివృద్దే ముఖ్యమంత్రి ధ్యేయం: ఏపిఎం

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి మహిళల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని ఏఎస్ పేట ఏపీఎం సతీష్ తెలిపారు. పొదుపు మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం వారి జీవనోపాదులు పెంపొందించేందుకు ప్రభుత్వం పెరటి కోళ్ల పథకం పెట్టిందన్నారు. ప్రభుత్వం అందజేసిన పెరటి కోళ్లను లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఎస్ పేట మండలంలోని పొదుపు మహిళలకు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి సూచనల మేరకు వివిధ పథకాలతో పాటు వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు 100 యూనిట్ల పెరటి కోళ్లు పంపిణీ చేశామన్నారు. ఒక్కో యూనిట్ ధర 3200 కాగా మండలానికి మూడు లక్షల 20వేల రూపాయలు విలువైన పెరటి కోళ్లను లబ్ధిదారులకు అందించామన్నారు. యూనిట్లు పొందిన లబ్ధిదారులు కోళ్ల పెంపకం ద్వారా అధిక ఆదాయం పొందగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీలు, వివోఏలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీల పోస్టర్లు విడుదల

విశాలాంధ్ర - నెల్లూరు: కోవూరు పట్టణంలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించే కబడ్డీ పోటీలు వాల్ పోస్టర్లను ఆదివారం కోవూరు లో, రాష్ట్ర వ్యవసాయసలహా మండలి సభ్యులు దొడ్డం రెడ్డి నిరంజన్ బాబు రెడ్డి, రామకృష్ణ రెడ్డి, చేతులు మీదుగా పోస్టర్లు ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి,10,11,12, తేదీలలో కోవూరు టౌన్ నందు రాష్ట్ర స్థాయి క్రీడలు నిర్వహిస్తామని కబడ్డీ అసోసియేషన్ సభ్యులు లవకుమార్ అన్నారు. ఆసక్తి కలిగిన క్రీడలు పాల్గొని కార్యక్రమం ను విజవంతం చేయాలని, జాన్సన్, విజయ్ బాబు అన్నారు. ఈ కార్యక్రమం లో యువజన విభాగం అధ్యక్షులు, మల్లవరపు చిరంజీవి, సచివాలయం కన్వీనర్ ప్రసాద్, ఎంపీటీసీ, వేణు గోపాల్, ఎస్‌సి సెల్ అధ్యక్షులు, అంజన రావు, కబడ్డీ అసోసియేషన్, సభ్యులు. కోదండ రామస్వామి దేవస్థానం సభ్యులు, మస్తాన్, పాల పర్తి రమేష్, మునెయ్య, చింటూ, శీను పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

విశాలాంధ్ర- లింగసముద్రం: కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు సూచనలతో మండలంలోని అంగిరేకుల పాడు గ్రామంలో ఆదివారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాల్ రావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు తో పాటు ప్రభుత్వ వైఫల్యాలను ప్రచారం చేశారు ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి దుర్మార్గపు పాలన పట్ల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని చంద్రబాబు నాయుడు పరిపాలన తిరిగి ప్రజలు కోరుకుంటున్నారని ఆయన తెలిపారు అభివృద్ధి గురించి ఎవరైనా మాట్లాడితే భయపెట్టి కేసులు పెడుతున్నారని అన్నారు. మరోసారి వైసీపీకి ఓటు వేస్తే గ్రామాలను వదిలిపెట్టి వలసలు పోవాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. తెలుగుదేశం పాలనలో అభివృద్ధి, సంక్షేమం రెండింటిని చంద్రబాబు నాయుడు పరుగులు పెట్టించారని గుర్తు చేశారు. అలాంటి వ్యక్తిని ఓడించి తప్పు చేశామనే భావన ప్రజల్లో ఉందన్నారు. ఈసారి తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించాలని గోపాలరావు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ శీకాకొల్లుకొల్లు బాబు, గ్రామ నాయకులు ముప్పురాజు వెంకటేశ్వర్లు, శేషయ్య, కొమరగిరి చెంచులు, దగ్గు మాటీ వెంకటేశ్వర్లు, పరిమి వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి పూరిమెట్ల మాల్యాద్రి, విశ్వనాథపురం సర్పంచి నాగేశ్వరరావు బోయిళ కొండప నాయుడు నీలం బ్రహ్మారెడ్డి, మండల తెలుగు రైతు అధ్యక్షులు మద్దెల రామారావు ఇతర నాయకులు పాల్గొన్నారు.

కర్నూలు జిల్లా జడ్జిని సత్కరించిన మాలేపాటి

విశాలాంధ్ర - కావలి : ఇటీవల ప్రమోషన్ పై కర్నూలు జిల్లా జడ్జిగా నియమితులైన నేరెళ్ల శ్రీనివాసరావు ను కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు సత్కరించారు. శ్రీనివాసరావు కుమార్తె నలుగు కార్యక్రమంలో భాగంగా ఆదివారం మాలేపాటి ఆయనను కలవడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాసరావు ని దుశ్శాలువాతో సత్కరించారు. ఇంకా ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఇందుకుగాను శ్రీనివాసరావు సుబ్బానాయుడు కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ ఉపాధ్యక్షులు, సీనియర్ న్యాయవాది పొట్లూరి శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ కావలి పట్టణ అధ్యక్షులు గ్రంధి యానాది శెట్టి, కావలి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, పోతుగంటి శ్రీకాంత్, టంగుటూరి శివప్రసాద్, తటవర్తి రమేష్, బైసాని చిన మాలకొండయ్య, సత్య, తదితర వైశ్య ప్రముఖులు, న్యాయవాదులుపాల్గొన్నారు.

యువగళం జెండాను ఆవిష్కరించిన మాలేపాటి

విశాలాంధ్ర - కావలి : నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బా నాయుడు ఆధ్వర్యంలో ఆదివా రం కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నారా లోకేష్ యువగళం పతాకాన్ని పార్టీ శ్రేణుల మధ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తెలుగుతేజం, యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర తలపెట్టి పది రోజులు పూర్తయిం దన్నారు. 100 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద యువగళం జెండాను ఆవిష్కరించామని, ఈ జెండా ఎలాగైతే రెపరెపలా డుతుందో, అదే విధంగా పాదయాత్ర కూడా కళకళలాడుతూ విజయవంతం కావాలని ఆ భగవంతుడిని కోరారు. ఆయన పాదయాత్ర కావలి నియోజకవర్గానికి ఎప్పుడు వస్తుందా? అని వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నామని, ఆయన వెంట నడిచేందుకు కావలి నియోజకవర్గ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉత్సాహంతో ఉన్నారని, మేము 4,000 మందితో అనుకుంటే పదివేల మంది వరకు కావలి నుండి పాదయాత్రలో పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. 120 నియోజకవర్గాలను కలుపుతూ ఆయన పాదయాత్ర కొనసాగుతుందని, ఆంధ్ర రాష్ట్రాన్ని ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకే ఈ పాదయాత్ర చేపట్టినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ మస్తాన్, పందల రమణమ్మ, దగదర్తి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చేజర్ల ఇబ్రిన్, దగదర్తి మండల నాయకులు తాళ్లూరు సుధాకర్, కావలి పట్టణ పార్టీ ముఖ్య నాయకులు శానం హరి, ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు నాయుడు, హరీష్, గొట్టిపాటి రాము, నలమోతు శ్రీనివాసులు, మనోహర్, వర్తినేని శ్రీనివాసులు, కొల్లూరి నారాయణ, చల్ల శ్రీహరి, కావలి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఆదాలకు ఘనంగా స్వాగతం పలకాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర- నెల్లూరు: మాజీ మంత్రి, నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డిని ప్రభుత్వం, నెల్లూరు రూరల్ కు ఇంచార్జి గా బాధ్యత లను అప్ప గించిన నేపథ్యంలో 6న నెల్లూరుకు తొలి సారి విచ్చేస్తున్న ఆదాలకు కోవూరు నియోజక వర్గం వైసిపి నాయకులు, కార్యకర్తలు, గృహ సారధులు, ప్రజా ప్రతినిధులు అభిమానులు అందరూ, నెల్లూరు అయ్యప్ప గుడి వద్దకు చేరుకొని స్వాగతం కార్యక్రమం లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మాజీ మంత్రి, కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు.

ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ అభ్యర్థులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రైవేటు ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు పిఎఫ్ సౌకర్యం, హెల్త్ కార్డులులతో పాటు ఎమర్జెన్సీ ఫండును ఏర్పాటు చేయిస్తాంపట్టభద్రుల ఆత్మీయ సమావేశంలో ఉపాధ్యాయులను, అధ్యాపకులను ఉద్దేశించి ప్రసంగించిన పేర్నాటి.పీలేరులోని కాకులారం పల్లిలో ఉన్న శ్రీ భువన విద్యాలయంలో అపుస్మా పీలేరు నియోజకవర్గ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్ని మండలాల ప్రైవేటు స్కూల్స్ ప్రైవేటు జూనియర్ కాలేజీల "కరస్పాండెంట్స్, టీచర్స్, లెక్చరర్స్ ఏర్పాటుచేసిన పట్టభద్రుల ఆత్మీయ సమావేశంలో పాల్గొని ప్రసంగించిన వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డిమాట్లాడుతూ ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశీస్సులతో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని తెలిపారు.జగన్ మోహన్రెడ్డి అభ్యర్థిగా ప్రకటించి నప్పటినుంచి పట్టభద్రుల ఎమ్మెల్సీ విధుల గురించి, వాటి విధానాల గురించి క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందని, వాటిలో భాగంగా ఈరెండు నెలల వ్యవధిలో ప్రచారంలో భాగంగా ప్రైవేట్ విద్యా సంస్థలలో పనిచేసే కరస్పాండెంట్స్, టీచర్స్, లెక్చరర్స్ సమస్యలను తెలుసుకున్నానని తాను చూసిన వాటిలో ముఖ్యంగా టీచర్స్, లెక్చరర్సుకు హెల్త్ కార్డులు,పిఎఫ్ సౌకర్యంలేదని తెలిపారు. ప్రైవేటు ఉపాధ్యాయుల అధ్యాపకులకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం తరఫున హెల్త్ కార్డులు, పిఎఫ్ సౌకర్యంతో పాటుగా అర్హులైన వారికి ఇళ్ళ స్థలాల ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని, రాబోయేరోజుల్లో మరింత బాధ్యతగా తీసుకొని సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి నన్ను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గారు, అన్నమయ్య జిల్లా అపుస్మా అధ్యక్షుడు రఘునాథ రెడ్డి , అన్ని స్కూల్స్, కాలేజీల కరస్పాండెంట్స్, టీచర్స్, లెక్చరర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పెంచలకోన ఆలయ శాశ్వత అన్నదానానికి విరాళం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని ప్రముఖపుణ్యక్షే త్రమైన పెంచలకోన లో స్వయం భువుశ్రీపెనుశిల లక్ష్మినరసింహ స్వామి దేవస్థానంలోని శాశ్వత అన్నదానంకు నెల్లూరు జిల్లా కలువాయి మండలం బాలా జీరావు పేట వాస్తవ్యులు ముది రెడ్డి నారాయణ రెడ్డి-శారద,కు మారుతాడు రేవంత్ కుమార్‌లు ఒక లక్ష నూట పదహారు రూపాయల చెక్కు ను ఆలయ ప్రాంగణంలో ఆలయ సహాయ కమీషనర్, కార్యనిర్వ హణ అధికారి ఆలయ ప్రదాన అర్చకుల ద్వారా సిబ్బం దికి అందించారు.

పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి: టిడిపి

విశాలాంధ్ర - కావలి : దివ్య హత్య కేసులో పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహ రించ కపోతే ఊరుకోమని కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు హెచ్చరిం చారు. దగదర్తి మండలం బోడిగుడిపాడు గ్రామానికి చెందిన పోలుబోయిన రఘురామయ్య మాధవిల కుమార్తె దివ్యకు 5 నెలల క్రితం రావూరు గ్రామానికి చెందిన గొల్లపోలు వెంకట రాజేంద్రతో వివాహం జరిగింది. అప్పటినుండి కట్నం తెమ్మని దివ్యను వేధిస్తూ, చిత్రహింసలు పెట్టి చివరకు హత్య చేసి దానిని ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని అన్నారు. కావలి ఏరియా ఆసుపత్రిలోని దివ్య మృతదేహాన్ని చూసి ఆవేదనకు గురై మాట్లాడారు. ఒక చేయి సరిగాలేక దివ్యాంగురాలైన దివ్య, ఫ్యాను రెక్కకు ఉరి ఎలా వేసుకుందని పోలీసులను ప్రశ్నించారు. దివ్య మరణించిన అనంతరం వారి తల్లిదండ్రులకు తెలుపకుండా నేరుగా ఆసుపత్రికి తరలించడం ఏమిటన్నారు. ఈమె మృతిపై ఎన్నో అనుమానాలు వ్యక్తం అవుతు న్నాయని అన్నారు. పోలీసులు దివ్య కేసును నిష్పక్షపాతంగా వ్యవహరించి వారి కుటుంబానికి న్యాయం జరిగే విధంగా వ్యవహరించాలని లేకపోతే జరిగే పరిణామాలకు పూర్తి బాధ్యత పోలీసులదే అని ఆయన హెచ్చరించారు.

ప్రజా సమస్యలు పై నిరంతర పోరాటం సాగిద్దాం

సీపీఐ సీనియర్ నాయకులు పముజుల దశరధరామయ్య

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సీపీఐ రూరల్ మండలం , సౌత్ మోపూరు గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం సీపీఐ గ్రామ శాఖ సమావేశం జరిగింది. శాఖ సమావేశం సందర్భంగా సీనియర్ నాయకులు పముజుల దశరధరామయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ , ప్రస్తుతం రాజకీ యాలు వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాలకు వ్యాపారమయంగా మారి పోయాయని, ప్రజల ప్రయోజనార్థం పని చేయాల్సిన ప్రజా ప్రతి నిధులు వారి ఆస్తులు కూడ బెట్టుకోవడం కోసం , వ్యక్తిగత పదవులు అను భవించడం కోసం లక్షల రూపాయలు ఖర్చు చేసి , కోట్ల రూపాయలు కూడ బెట్టుకోవడం కోసం వ్యాపార కేంద్రం గా రాజ కీయాలను వాడుకుంటున్నారన్నారు. ప్రజా ప్రయోజం కోసం పనిచేస్తున్న సీపీఐలో సభ్యులుగా మరింత ఉత్సుకతతో మన మందరం పనిచేయాలని పిలుపు నిచ్చారు. శాఖ నూతన కార్యదర్శి గా తుళ్ళూరు ఆది శేషయ్య ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ శాఖ సమావేశంలో సీపీఐ రూరల్ మండల సహాయ కార్యదర్శి యర్రబల్లి ఆది నారాయణ , జిల్లా చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు సల్లా నరసయ్య పాల్గొన్నారు.

సచివాలయం కన్వీనర్లకు గృహ సారధులకు దిశా నిర్దేశం

విశాలాంధ్ర-లింగసముద్రం : సచివాలయ కన్వీనర్లు గృహసారధుల అవగాహన కార్యక్రమం ఆదివారం వేముల అంజయ్య కళ్యాణం లో జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహేందర్ రెడ్డి, కందుకూరు నియోజకవర్గ పరిశీలకులు కొమ్మూరి కనకారావు పాల్గొని గృహసారధులకు సచివాలయ కన్వీనర్లకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ఈ కార్యక్రమము.ఒక యజ్ఞం లా ముందుకు పోవాలని ఇప్పటి వరకు1.65కోట్ల రూపాయలు సంక్షేమ ఫలాలను ప్రతి ఇంటికి చేరవేశారని మధ్యలో ఎలాంటి దళారి వ్యవస్థ లేకుండా నేరుగా బ్యాంక్ అకౌంట్ లోని జమ చేయడం జరిగిందని, ఇంకా రెండు శాతం ప్రజలు అనివార్య కారణాలవల్ల సంక్షేమ ఫలాలకు దూరంగా ఉన్నందువల్ల 2శాతం ప్రజలను కూడా ఈ కన్వీనర్లు గృహసారధుల గమనించి వారికి తగిన మేలు చేస్తారన్నారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు చేరుస్తారని తెలిపారు. ఈ గృహ సారధులకు కన్వీనర్లకు ఉచిత బీమా సౌకర్యం కల్పిస్తారని చెప్పారు. కందుకూరుకు బైపాస్ రోడ్డు సాంక్షన్ అయినది త్వరలో వారం పది రోజులలో జీవో విడుదలవుతుందన్నారు. అదేవిధంగా వెలుగొండ ప్రాజెక్టు నుండి రాళ్లపాడు ప్రాజెక్టుకు అనుసంధాన కాలువ పనులు త్వరలో పూర్తవుతాయి తెలిపారు. రేపటి నుంచే గృహ సారధులు కన్వీనర్లు వారి వారి బాధ్యతలను, చేపట్టాలని సూచించారు.మా నమ్మకం నువ్వే జగన అన్న కిట్లు గృహ శారదలకు అందజేయడం జరిగినది కార్యక్రమంలో ఎంపీపీ పెన్నా కృష్ణయ్య, లింగసముద్రం ప్రెసిడెంట్ పులి వీర రాఘవులు,మండల కన్వీనర్ పిచ్చపాటి తిరుపత రెడ్డి, కృష్ణారెడ్డి లింగసముద్రం మండల నాయకులు పాల్గొన్నారు.

నేదురుమల్లిని కలిసిన తేగచర్ల వైసిపి నాయకులు

విశాలాంధ్ర-రాపూరు:తిరుపతి జిల్లా వైసిపి అధ్యక్షులు వేంకటగిరి నియేజకవర్గసమన్వ యకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డిని రాపూరు మండ లం తే గచర్ల గ్రామ వైసీపీ నా యకులు సత్తు పెంచలస్వామి, గోళ్ళ కొండయ్య యాదవ్, బుజ్జి రెడ్డి ఎంపిటిసి,అక్కిరెడ్డి పంచా యతీ ఉప సర్పంచ్, రవీంద్రారెడ్డి శివచెంచయ్య, గరిమెన పెంటవేంకటేశ్వర్ల నాయుడు, వేంకటనరసయ్యనాయుడు గంగయ్య యాదవ్,రత్నయ్యనాయుడు, ఆదివారం వేంకటగిరి టౌన్ లో మాజీ సీఎం జనార్ధనరెడ్డి నిల యం నందు నేదురుమల్లి రాం కుమార్ రెడ్డిని మర్యాద పూర్వ కంగా కలిసి శాలువాతో పూల మాలతో పుష్ప గుచ్ఛాలు అందజేసారు. తదనంత రం నేదురు మల్లి మాట్లాడుతూ వైఎస్ఆర్ సిపి గ్రామల నుంచె ముఖ్య మంత్రి జగన్మో హన్ రెడ్డి అందిం చిన నవరత్నాలు, ఇచ్చిన, ఇవ్వ బోయే పథకాల ఫలాల గురించి ప్రజలకు అవగాహన కల్పించా లని,నాయకులు,కార్య కర్తలు సైనికుల వలే పనిచెయలని తెలియజెసారు. తెగచర్లగ్రామం లో పార్టీ గురించి అడిగి తెలుసు కొన్నారు.ఈ కార్యక్రమములో నేదురుమల్లి వేంట మండల జెసి ఎస్ ఇంచార్జి దందోలు లక్ష్మీనాయణరెడ్డి, పుట్టంరెడ్డి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

మెగా జాబ్ మేళాకు భారీ స్పందన

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని డిబియస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు భారీ స్పందన వచ్చింది. కళాశాలలో బహుళ జాతీయ కంపెనీ హెచ్. సి.యల్ నిర్వహించిన ఆఫ్ క్యాంపస్ ఎంపికలకు సుమారు 500 మంది విద్యార్థులు హాజరయ్యారు. బృందచర్చలతో పాటు వ్యక్తిగత మౌఖిక పరీక్షలు నిర్వహించారు. ఈ ఎంపికలో 120 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రెటరీ దామిశెట్టి బాల సురేష్ బాబు మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యతో పాటు ఉద్యోగ కల్పన కూడా డి. బి. యస్ కళాశాలకే సాధ్యమని ఆయన అన్నారు. కళాశాలలో నిర్వహించిన ఎంపికల్లో 120 మంది ఎంపిక కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు మాట్లాడుతూ కళాశాలలో నేడు ఆఫ్ క్యాంపస్ మెగా జాబ్ మేళా నిర్వహించామని, సోమవారం ఆన్ క్యాంపస్ ఎంపికలు నిర్వహస్తున్నామన్నారు. ఆన్ క్యాంపస్ ప్లేస్ మెంట్స్ లో కళాశాలలో నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఒక మంచి అవకాశమన్నారు. ప్రతి విద్యార్థి ఈ మంచి అవకాశాన్ని వినియోగించుకొని ఉజ్వల భవిష్యతుకు బంగారు బాట వేసుకోవాలని సూచించారు. ఆఫ్ క్యాంపస్ లో ఎంపికైన అభ్యర్థులను ఆయన ఆయన అభినందించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి. రావు మాట్లాడుతూ డి.బి.యస్ కళాశాలలో కొలువుల జాతర జరిగినదని, ఇంత మంది విద్యార్థులు ఉద్యోగానికి ఎంపిక అవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో జి. రమేష్ బాబు, ప్లేస్ మెంట్ ఆఫీసర్ ఎస్.నాగ కిషోర్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

ఘనంగా మగ్దూం మొహియుద్దీన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర -నెల్లూరు: .రాష్ట్రోపాధ్యాయ సంఘం(ఎస్‌టీయు ఏపీ) కందుకూరు జోన్ ఆధ్వర్యంలో ఎస్‌టీయు వ్యవస్థాపకులు కామ్రేడ్ మగ్దూం మొహియుద్దీన్ 115 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి వై అశోక్ బాబు మాట్లాడుతూ ప్రగతిశీల భావాలతో, ఉపాధ్యాయుల పక్షాన నిలబడి, తాను నమ్మిన సిద్ధాంతానికి తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప పోరాట కమ్యూనిస్టు యోధుడు ను స్మరించుకోవటం మనందరి బాధ్యత అని అని మాట్లాడారు. రాష్ట్ర కౌన్సిలర్ పి కిష్టయ్య మాట్లాడుతూ ఆనాటి నాయకులు త్యాగాల ఫలితంగానే ఎన్నో సాధించుకున్నామని, కానీ నేడు అవి ఒక్కొక్కటిగా కోల్పోవాల్సిన పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు గద్దగుంట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆనాటి నాయకుల ఉద్యమ పోరాటాలు, ఉద్యమ స్ఫూర్తి నేటి తరానికి ఒక దిక్సూచి లాంటిదని మాట్లాడారు. నాయకులు ముల్లారి మల్లికార్జున మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి అంతిమంగా ఉద్యమమే శరణ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టీయు జిల్లా కార్యదర్శి వల్లపు మురళి, మాజీ ఆర్థిక కార్యదర్శి కేక కృష్ణ , ఉపాధ్యాయ వాణి కో కన్వీనర్ నాగిశెట్టి మాల్యాద్రి , వివి పాలెం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేపీ జాన్సన్ కొంజేటి శ్రీనివాసరావు, కందుకూరు మండల అధ్యక్షులు గల్లా వెంకట్రావు గారు,లింగసముద్రం మండల అధ్యక్షులు ఎస్ కే బాబు, గుడ్లూరు మండల అధ్యక్షులు కందుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదానికి గురైన జర్నలిస్ట్‌ను పరామర్శించిన చేజర్ల

విశాలాంధ్ర- నెల్లూరు: ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన ప్రముఖ కోవూరు విశాలాంధ్ర సీనియర్ జర్నలిస్ట్ కొమారి జనార్దన్‌నుపడుగు పాడు నివాసంలో శనివారం నెల్లూరు టీడీపీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి పరామర్శించారు. చికిత్స చేయించుకున్న జనార్దన్ విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆయన ఆరోగ్యస్థితిని అడిగి మనో ధైర్యంగా ఉండాలని చేజర్ల అన్నారు. ఈయన వెంట, టీడీపీ నేతలు ఇంటూరు విజయ్, పి.వెంకటేష్, జిల్లా బీసీ సంఘం మహిళా అధ్యక్షురాలు, కొమారి విజయమ్మ, టీడీపీ నాయకుడు వేణు పాల్గొన్నారు.

విద్యారంగానికి మైథిలి మనోహర్ రెడ్డి సేవలు మరువలేనివి

ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు టౌన్ హాల్లో అపుస్మా ఆధ్వర్యంలో మైథిలి మనోహర్ రెడ్డి టాలెంట్ టెస్ట్ అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పార్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పలువురు అపుస్మా నాయకులు మనోహర్ రెడ్డి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. చంద్రశేఖర్ రెడ్డి మాట్లా డుతూ మైథిలి మనోహర్ రెడ్డి విద్యా రంగానికి ఎనలేని సేవలు చేశారని అందించారని తెలిపారు. మనోహర్ రెడ్డి ఆశయ సాధన దిశగా అపుస్మా సేవలం దించడం అభినంద నీయ మన్నారు. ఎమ్మెల్సీగా ప్రైవేట్ విద్యారంగం అభివృద్ధికి తన సహకారం అందిస్తానని చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

13వ వికాస్ ఆరోగ్య దీపికవిడత మందుల పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: వికాస్ ప్రజాహిత సేవా సమితి ఆధ్వర్యంలో ప్రవేశ పెట్టిన వికాస్ ఆరోగ్య దీపిక పథకం కింద ఉచితం గా పేదలకు మందులు పంపిణీ చేసే కార్యక్రమం బాలాజీ నగర్ లోని వికాస్ ప్రజాహిత సేవా సమితి కార్యాలయం(వికాస్ హై స్కూల్) లో ఆదివారం జరిగింది. పదమూడవ వ విడతగా జరిగిన ఈ కార్యక్రమంలో వికాస్ ఆరోగ్య దీపికకు చేయూత నందించిన దాతలు నేలపు వివేకానంద రెడ్డి విశాఖపట్నం వాస్తవ్యులు బండి ప్రసాద్ రావ్ జమ్ముల దిన్నె అశోక్ ముఖ్య అతిథిలుగా, విచ్చేసి మందులను పంపిణీ చేశా రు. అనంతరం వికాస్ ప్రజాహిత సేవాసమితి వ్యవస్థాపకులు కార్పొరేటర్ కర్తం ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి నెల 50 వేల రూపాయల విలువ చేసే మందులను పేదలకు ఈ పథకం కింద అందిస్తున్నామని, పేదల ఆరోగ్యం కోసం గత సంవత్సరం12ఫిబ్రవరి,2022 శాసన సభ్యులు పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్‌చే ఈ బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. ఇప్పటి వరకు ఈ పథకానికి అనేకమంది దాతలు సహకారం అందించారని వారికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. నేడు దాతలు అందించిన ముప్పై వేల రూపాయల మందులతో పాటు ఇరవై వేల రూపాయల మందులకు తన సొంత నిధులు వెచ్చించి మొత్తం యాభై వేల రూపాయల మందులను పేదలకు అందించడం జరిగింది అని కర్తం తెలిపారు. మరింతగా దాతలు ముందుకు వచ్చి ఈ మంచి కార్యక్రమానికి సహకారం అందించి చేయూత నివ్వాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ సాయి మహావిద్యాలయ విద్యార్థినికి జిల్లాలో ద్వితీయ స్థానం

విశాలాంధ్ర- నెల్లూరు: నెల్లూరు జిల్లా మొత్తం 150 ప్రైవేట్ స్కూల్స్ నుండి 5 వేల మంది 10 వ తరగతి విద్యార్థులతో జరిగిన ఎంఎంటిఎస్ఇ అనే టాలెంట్ టెస్టులో శ్రీసాయి మహా విద్యాల యంలో 10వ తరగతి చదువుతున్న బి.నిషిత జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించి స్కూల్ పేరును జిల్లా స్థాయిలో అగ్ర భాగాన నిలిపిందని స్కూలు యాజమాన్యం తెలిపింది. నిన్న టౌన్ హాల్లో శనివారం జరిగిన బహుమతి ప్రదానోత్సవ సభలో అతిథుల చేతుల మీదుగా బహుమతి పొందిన ఆ విద్యార్థినికి అభినందనలు తెలుపుతున్నామని స్కూలు నిర్వాహ కులు తెలిపారు.

7 న బాలాజీ నగర్ బ్రాహ్మణ సేవా సంఘం వ్యవస్థాపక దినోత్సవం

విశాలాంధ్ర- నెల్లూరు సిటీ: బ్రాహ్మణ సేవా సంఘం బాలాజీ నగర్ బ్రాహ్మణ సేవా సంఘం బాలాజీ నగర్ శాఖ ఆధ్వర్యంలో ఇప్పటికీ 41సంవత్సరాలు నిండిన సందర్భంగా సంఘ వ్యవస్థాపక సభ్యులు నేల నూతల శ్రీనివాసమూర్తి, ఊరి బండి సుబ్రహ్మణ్యశాస్త్రి, రాఘవ రామమూర్తిలను ఘనంగా సన్మానించేందుకు వ్యవస్థాపక దినోత్సవం మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు సంఘ భవనమైన కురువాద లలితమ్మ కళ్యాణ మండపంలో నిర్వహించనున్నారు. సంఘ కార్యవర్గ సభ్యులు పూర్వ సంఘ అధ్యక్ష కార్యదర్శులు జీవిత సభ్యులు నెల్లూరు నగర బ్రాహ్మణ బంధువులందరూ హాజరై ఈ కార్యక్రమంను జయప్రదం చేయాలని కోరుతున్నామని అధ్యక్షులు శనగవరపు సత్యనారాయణ మూర్తి, ప్రధాన కార్యదర్శి మామిళ్ళపల్లి కాంతారావు ఒక ప్రకటనలో తెలిపారు.

అగ్నికుల క్షత్రియ స్వర్ణకారులకు రుణాలివ్వాలి

- కమ్యూనిటీ హాల్ భూమి పూజలో నాయకుల డిమాండు

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: ఏపీ అగ్నికుల క్షత్రియ స్వర్ణకార సంక్షేమ సంఘం స్వర్ణ కా రులకు ప్రభుత్వం కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయాలని ఆ సంఘం నా యకులు కోరారు. కొండ్లపూడి గ్రామ పరిధిలోని హౌస్ ఫర్ ఆల్ టిడ్కో, జగనన్న కాలనీ ఇళ్ల సమీప ప్రాంతంలో ఆదివారం ఆ సంఘ కమ్యూనిటీ హాల్ భూమి పూజ కార్యక్రమాన్ని సంఘ నాయకులు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన 46వ డివిజన్ కార్పొరేటర్ వేలూరు మహేష్ మాట్లాడుతూ మాజీ మంత్రి, నగర ఎమ్మెల్యే పోలిబోయిన అనిల్ కుమార్ యాదవ్ సహకారంతో భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారని తెలిపారు. సంఘ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శి చిత్తాతూరు రామకృష్ణ, వేలూరు ప్రసాదులు మాట్లాడుతూ తమ సంఘ నాయకులు. సుమారు 30 సంవత్సరాల నుంచి కమ్యూనిటీ హాల్ కోసం గత ప్రభుత్వాలకు విన్నవించారని తెలిపారు. అయినప్పటికీ ఫలితం శూన్యమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం లో నగర ఎమ్మెల్యే సహకారాలతో కమ్యూనిటీ భూమి పూజ నిర్వహించామని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యంగా అగ్నికుల క్షత్రియ స్వర్ణకార సంక్షేమ సంఘ స్వర్ణకారులను ఆదుకునేలా స్వర్ణకార సముదాయ కాంప్లెక్స్ ను నగర పరిధిలో ప్రభుత్వం నిర్మించి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్ రఘురాం, కుల పెద్దలు నగిరి చంద్రశేఖర్, మద్దూరు సుబ్బారావు, మిట్ట ధనంజయ, సూపర్ సురేష్, సంఘ గౌరవ అధ్యక్షులు ప్రసాద్ రావు, సాదా గోపి, లాలాపేట సుధీర్, తిరువత్తూరు సునీల్, మునికృష్ణ, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

స్పందన వేదికను సద్వినియోగం చేసుకోవాలి: కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: ప్రజా సమస్యల పరిష్కార వేదికగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కమిషనర్ హరిత ఆకాంక్షించారు. సోమవారం కార్యాలయంలో జరిగే స్పందన వేదికలో సమస్యల పరిష్కారం కోసం 'డయల్ యువర్ కమిషనర్' కార్యక్రమంలో భాగంగా ఉదయం 9.30 గంటల నుంచి 10.30 వరకు 0861-2355678 నెంబరుకు ఫోన్ ద్వారా సమాచారం అందించాలని, అనంతరం కార్యాలయంలో కమిషనర్ ను నేరుగా కలిసి సమస్యలను ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అందు కున్న సమస్యలను వీలున్నంత త్వరగా పరిష్కారం అందించేందుకు అన్ని విభాగాలను సమన్వయం చేసుకొని కృషి చేస్తామని కమిషనర్ తెలిపారు.

ఉత్సాహంగా జిల్లా స్థాయి ఆటోమొబైల్ డీలర్స్ క్రికెట్ ఛాంపియన్‌షిప్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సింహపురి స్పోర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెయిన్ స్కూల్‌లో జిల్లాస్థాయి ఆటోమొబైల్ కార్ డీలర్స్ క్రికెట్ ఛాంపియన్షిప్ పోటీలను ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ సహకారంతో రెయిన్ బో పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించామని ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి నిమ్మల వీర వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లా మొత్తం నుండి 8 జట్లు 120 మంది క్రీడాకారులు పాల్గొన్నారని, పని ఒత్తిడి తగ్గించుకొనేందుకు, ఒడిదుకులు తట్టుకొని మానసిక ఉల్లాసానికి క్రీడలు చాలా ముఖ్య ఉద్దేశంగా ఆహ్లాదకరమైన పోటీతత్వం కలిగించేందుకు ఈ పోటీలు నిర్వహించామని తెలిపారు. ఈ పోటీలలో జిల్లా విజేతగా భార్గవి ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ నెక్సా జట్టు ద్వితీయ బహుమతి భార్గవి ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎరీనా జట్లు గెలుపొందాయని తెలిపారు. బెస్ట్ బౌలర్ పవన్, బెస్ట్ బ్యాట్స్‌మాన్ సతీష్, బెస్ట్ ఆల్ రౌండర్ అహ్మద్ లు కైవసం చేసుకున్నారని తెలిపారు. విజేతలకు జిల్లా బాడ్మింటన్ అసోసియేషన్ గాదంశెట్టి వెంకట శ్రీకాంత్ అతిథిగా విచ్చేసి బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల ప్రోత్సా హానికి కృషి చేస్తిన్న సింహపురి స్పోర్ట్స్ ఫౌండేషన్ ను కొనియాడారు. మానసిక ఒత్తిడిని తగ్గించుకొని వయస్సు, ఉద్యోగ హోదాలను మరిచి అందరూ ఒక్క చోట చేరడం చాలా గొప్ప విషయమని తెలిపారు. విజేతలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రమణమూర్తి, సునీల్, రెయిన్ బో స్కూల్ వ్యాయమ విద్యా ఉపాధ్యాయు డు జావేద్, శివకృష్ణ, మల్లికార్జున, రాజేష్ పాల్గొన్నారు.

నాపై బెదిరింపులు, దౌర్జన్యాలు జరుగుతున్న సమయంలో సిబ్బందిని తగ్గిస్తారా?: కోటంరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: వైసీపీ రెబెల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆదివారం నెల్లూరులోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడు తూ ప్రభుత్వం కక్ష సాధింపులో భాగంగా తనకు ఉన్న నలుగురు గన్‌మెన్ లలో ఇద్దరినీ తొలగించారు. ఫోన్ టాపింగ్‌కు సంబంధించి అనేక ఆరోపణలు చేసినందుకు కక్షసాధింపు చర్యలు చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బెదిరింపులు వస్తున్న నేపథ్యంలో భద్రతను మరింత కల్పించాల్సింది పోయి ఉన్న భద్రతను తొలగించారు. గన్ మెన్లను తగ్గించడం ఇది నాకు ప్రభుత్వం ఇచ్చిన గిఫ్ట్. నేను కూడా ప్రభుత్వా నికి రిటర్న్ గిఫ్ట్ ఇస్తున్నాను. నాకు కేటాయించిన ఇద్దరు గన్ మెన్ లు కూడా నాకు అవసరం లేదు.ప్రభుత్వానికి వారిని సరెండర్ చేస్తున్నాను..గన్ మెన్ విషయంలో నెల్లూరు ఏఎస్ పి అబద్ధాలు ఆడుతున్నారు. నాకు ఇప్పటి వరకు నలుగురు గన్ మెన్ ఉన్నారు. వారిలో ఇద్దరు గన్‌మెన్‌లను తొలగించారు. ఏకే47 ఉన్న వ్యక్తిని తొలగించారు. సినిమా డైలాగు అనుకోవద్దు నేను మాత్రం తగ్గేదే లేదు' అని ప్రభుత్వానికి వార్నింగ్ ఇచ్చారు. మరింత కసితో ఇంకా ముందుకు పోతానంటూ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సవాల్ విసిరారు. నన్ను ప్రజలు, కార్యకర్తలు.. అభిమానులే కాపాడుకుంటారు..ప్రజలే నన్ను రక్షించుకుంటారు.. తాడోపేడో తేల్చుకుంటాను..' అని కోటంరెడ్డి అన్నారు.

ఎస్‌టి,ఎస్‌సి, బిసి మైనారిటీ యునైటెడ్ ఫోరం జిల్లా అధ్యక్షురాలుగా ఎస్‌డి ఆరిఫా

విశాలాంధ్ర-రాపూరు: ఎస్‌టి, ఎస్‌సి, బిసి, మైనారిటీ యునైటెడ్ ఫోరం జిల్లా అధ్య క్షురాలు గా రాపూరు మేజర్ పంచాయతీ 7 వార్డు సభ్యురాలు, రాపూరు బిట్ 1 సచివాలయ కన్వీనర్ సయ్యద్ అరీఫా యునైటెడ్ ఫోరం అధ్య క్షురాలుగా ఎన్నిక కావడం తో సైదాపురంలో యునైటెడ్ ఫోరం సభ్యులు పార్వతితో, పూలమాలలతో, పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఇంటూరి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : వలేటివారిపాలెం మండలం చుండి గ్రామానికి చెందిన కామినేని బంగారు అంకప్ప నాయుడు కుమారుడు జగదీష్ కుమార్, జానవిల వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షుడు చొప్పర రాఘవులు, నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కామినేని అశోక్, నాయకులు కామినేని వీరయ్య, చిన్న బ్రహ్మయ్య, మోడల్ స్కూల్ చైర్మన్ వి.వి సత్యనారాయణ, మేకల అశోక్ మరి ఇతర నాయకులు పాల్గొన్నారు. వలేటివారిపాలెం మండలం అయ్యవారిపల్లి గ్రామంలో టిడిపి కార్యకర్త మల్లెబోయిన అంజయ్య ఇటీవల మరణించగా, ఆదివారం అంజయ్య కుటుంబ సభ్యులను పరామ ర్శించి కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ధైర్యం చెప్పారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆవుల నరేష్, స్థానిక నాయకులు కూడలి భాస్కర్, సుబ్బారావు, పెద్దరంగయ్య,పాలేటి కొండయ్య, ఉప్పుటూరు పెదకొండయ్య ఉన్నారు.

నేషనల్ బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డుకు ఎంపికైన బొల్లినేని ధనుష్

విశాలాంధ్ర- నెల్లూరు: ఉదయగిరి నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇంచార్జ్ బొల్లినేని వెంకట రామారావు తనయుడు కు గ్లోబల్ ఇండియా బిసినెస్ ఫోరమ్ ఆధ్వర్యంలో విజయవాడ నోవోటెల్ హోటల్లో శనివారం నిర్వ హించిన నేషనల్ బిజినెస్ ఎక్సిలెన్స్ 2023, అవార్డుల ప్రదానం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ బిజినెస్ ఎక్సిలెన్స్ 2023, అవార్డులకు ఎంపికైన బొల్లినేని ధనుష్ ని అభినందిస్తూ వీరిని స్ఫూర్తిగా తీసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలు అందిస్తున్న సహకారాన్ని అందిపుచ్చుకొని వ్యాపార రంగంలో పెట్టుబడి పెట్టేందుకు ఔత్సహిక పారిశ్రామిక వేత్తలు ముందుకు రావలని కోరారు. తద్వారా వ్యాపార రంగం అభివృద్ధి చెందడంతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిన వారవుతారని గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్ అన్నారు. తొలుత వివిధ పరిశ్రమలకు చెందిన పారిశ్రామిక వేతలకు అవార్డులను అందజేశారు.ఈ కార్యక్ర మంలో రిపబ్లిక్ ఆఫ్ సురినామ్ రాయబారి అరుణ్‌కోమర్ హార్దియన్, ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ నైజీరియా హై కమిషనర్ అహ్మద్ సులే, నేపాల్ రాయబారి డాక్టర్ శంకర్ ప్రసాద్ శర్మ, రిపబ్లిక్ ఆఫ్ ఫిజీ హై కమిషనర్ కమలేష్ ప్రకాష్, గ్లోబల్ ప్రెసిడెంట్, గ్లోబల్ ఇండియా బిజినెస్ ఫోరమ్, అధ్యక్షులు డా. జితేంద్ర జోషి, పలువురు పారిశ్రామిక వేత్తలు, అవార్డు విజేత లు పాల్గొన్నారు. నేషనల్ బిజినెస్ ఎక్సిలెన్స్ అవార్డులకు ఎంపికైన బొల్లినేని ధనుష్ కు పలువురు నియో జక వర్గం టీడీపీ నేతలు,అభిమానులు అభినందనలు తెలిపారు. ఉదయగిరి నియో జకవర్గానికి చెందిన ధనుష్ ఈ అవార్డు కు ఎంపిక అవడం ఈ ప్రాంత ప్రజలుగా మాకు మా ప్రాంతానికి గర్వకారణంగా ఉందని నియోజకవర్గ తెలుగు యువత హర్షంవ్యక్తం చేస్తున్నారు.

జగనన్న నమ్మకాన్ని నిలబెట్టండి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: చేజర్లలో గృహ సారధుల సమావేశం ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చేందుకు నియమించిన గృహ సారథులు, సచివాలయ కన్వీనర్ల జగనన్న నమ్మకాన్ని నిలబెట్టాలని పేదల పక్షాన నిలవాలని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. వైసీపీ నియోజకవర్గ పరిశీలకులు సింగసాని గురుమోహన్ తో కలసి సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లకు శిక్షణా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అన్ని సేవలను, పథకాలను ప్రజల ముగింటికే తెచ్చి అభివృద్ధి ఫలాలను అందిం చడంలో ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు అంకితభావంతో పనిచేసి ప్రభుత్వానికి పార్టీకి అండగా నిల వాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. అర్హులైన వారికి వెంటనే సంక్షేమ పథకాలు అందేలా గృహసారథులు కృషి చేయాలన్నారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు క్షేత్రస్థాయిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా నడిచి ప్రజాలకు సంక్షేమ పథకాలు అందించేలా చూడాలన్నారు. నియోజకవర్గ పరిశీలకుడు గురుమోహన్ మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పరిపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ప్రజలందరూ మరోసారి ఆశీర్వ దించాల్సిన అవసరం ఉందన్నారు.తాను మెనిఫెస్టోలో ఇచ్చిన హామిలలో 98 శాతం నెరవేర్చి నప్పుడు ఇప్పటి నుంచే 175 సీట్లు గెలిచేందుకు అందరూ క్షేత్రస్థాయిలో పనిచే యాలన్నారు. అంతకు ముందుగా చేజర్లకు విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి, పరిశీలకులు గురుమోహన్ ను మండల నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గృహ సారధు లకు, కన్వీనర్లకు నిర్వహించాలిన విధులు, బాధ్యతల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అపుస్మా ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మంచి వ్యక్తికి ఓటు వేశామన్న భావన కలుగజేసేలా పనిచేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా పీలేరు భువనా విద్యాలయంలో అపుస్మా ఆధ్వర్యంలో తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి మద్దతుగా ఉపాధ్యాయులు ఆత్మీయ సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డికి అభినందనలు తెలిపి..ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిస్వార్థ పరు డు, సేవాభావం కలిగిన చంద్రశేఖర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యతగా మంచి వ్యక్తికి ఓటు వేసేమన్న భావన మీ అందరికి కలుగజేసేలా పనిచేస్తానని చంద్రశేఖర్ రెడ్డి చెప్పారు. ప్రభుత్వ, విద్యా వ్యవస్థకు అనుగుణంగా ప్రైవేట్ విద్యా వ్యవస్థ కూడా అభివృద్ధి చెందా లని.. అప్పుడే ప్రభుత్వంపై భారం లేకుండా ప్రైవేట్ విద్యా సంస్థలు ఎదుర్కొంటున్న పలు సమస్యలు ఇప్పటికే తమ దృష్టికి వచ్చాయని..వాటి పరిష్క రించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు 10 సంవత్స రాల గుర్తింపు త్వరలో సాధిస్తామని..అంతే కాకుండా ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు మంజూరుకు గట్టిగా కృషి చేస్తానని తెలిపారు.

నేడు సచివాలయ కన్వీనర్లకు, వలంటీర్లు..

గృహ సారధులకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం ప్రాంగణం లో సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు సచివాలయ కన్వీనర్లకు, వలంటీర్ల కు గృహ సారధులకు అవగాహన సదస్సు నిర్వహిస్తామని మండల మీడియా అధికార ప్రతినిధి పరిటాల వీరాస్వామి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కందుకూరు శాసన సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు కొమ్మూరి కనకారావు హాజరవు తారన్నారు. ఈ అవగాహన సదస్సు కు మండలంలోని గ్రామ వార్డు వలంటీర్లు, సచివా లయ కన్వీనర్లు, గృహ సారథులు ప్రతి ఒక్కరూ తప్పని సరిగా హాజరు కావాలని పిలుపు నిచ్చారు. ఈ సదస్సులో సచివాలయ కన్వీనర్లకు గృహ సారధులకు వారి విధివిధానాలను తెలుపుతా మన్నారు. అనంతరం సమావేశానికి హాజరైన సచివాలయ కన్వీనర్లకు, గృహసారధులకు ప్రసారసామగ్రి కిట్స్ అందిస్తామని మండల మీడియా అధికారి ప్రతినిధి పరిటాల వీరాస్వామి తెలిపారు.

ముగ్గురు మృతికి కారణమైన వాహనదారుడిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం లోని వాహనాన్ని జాతీయ రహదారిలో శనివారం జరిగిన కారు ద్విచక్ర వాహన ఢీకొన్న ప్రమాదంలో మృతిచెంది న గంగోడి ప్రతాప్ యాదవ్, కూ తురు, కొడుకు ముగ్గురు మృతి కి కారణ మైన వాహన దారుల ను కఠినంగా శిక్షించాలని పోలీ స్టేషన్ వద్ద గ్రామస్తులతో ఉల్లి పాయల లీలాకృష్ణ యాదవ్ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా యాదవ్ మాట్లాడుతూ ప్రమా దం పై ఎస్ పి తో మాట్లాడామని, పోలీస్ అధికారులు ప్రమాదానికి కారణమైన వాహన దారుని పై ఎఫ్ఐఆర్ నమోదుచేసి రిమాండ్‌కు పంపామని, కఠినశిక్ష పడేలా చేస్తామని తెలిపారమన్నారు. మృతి చెందిన కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం అందిం చాలని కోరుతున్నామని ఉల్లిపాయల లీలా కృష్ణ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితో గుండవోలు గ్రామస్తులు పాల్గొన్నారు.

సచివాలయ కన్వీనర్ల గృహసారధులకి అవగాహన సదస్సు

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల కేంద్రమైన ఉలవపాడు స్టేషన్ పక్కన గల ప్రాంగణంలో ఈ నెల 7న మంగళవారం సాయంత్రం 2 గంటలకు నూతనంగా నియమితులైన సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులకు అవగాహన సదస్సు (ట్రెనింగ్) నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కందుకూరు శాసనసభ్యులు మాను గుంట మహీధర్ రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు కొమ్మూరు కనకారావు హాజరవుతున్నార ని ఉలవపాడు మండలంలోని సచివాలయాల కన్వీనర్లు, సచివాలయాల గృహసారధులు, వాలంటీర్లు పాల్గొంటారు. ఈ సమావేశానికి హాజరైన సచివాలయ కన్వీనర్లకు, గృహసారధులకు ప్రచార సామగ్రి కిట్స్ అందించనున్నారని జెసిఎస్ మండల ఇంచార్జ్ వెలిచర్ల ధనకోటి తెలిపారు.

పెంచల కోనలో మాఘ పౌర్ణమి పుష్పయాగం ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలం లోని పెంచలకోన క్షేత్రం లో వెలసిన పెను శిల లక్ష్మీనర సింహ స్వామి దేవస్థానంలో మాఘపౌర్ణమి సందర్భంగా శ్రీవార్లకు పుష్పయాగంలో భాగంగా శనివారం సా 6 గంట లకు అంకురార్పణ ప్రారంభించారు. ఆదివారం ఉ 8.30 గంటలకు స్నపన తిరుమంజనం సాయంత్రం 4 గంటలకు పుష్పయాగం ఆలయ ప్రధాన అర్చకులు, వేదపండితుల మంత్రోచ్చారణలతో వైభవంగా నిర్వహించారు. భక్తులు ఆదివారం వివిధ కార్యక్రమాలు నిర్వహింమాని ఆలయ పాలకవర్గ చైర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి, ఆలయ అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వాహణ అధికారి కె.జనార్ధనరెడ్డి తెలిపారు.

ప్రభుత్వ పథకాలు అకారణంగా నిలిపేస్తున్నారు: జనసేన

విశాలాంధ్ర- నెల్లూరు: పింఛన్లు, ప్రభుత్వ పథకాలు అకారణంగా నిలిపివేస్తున్నారని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ అన్నారు. జనసేన కార్యకర్తల ఆత్మీయ పలకరింపులో భాగంగా ఈరోజు స్థానిక 29 వ డివిజన్‌లో ఖలీల్ బాయ్ ని కలిసి వారి కుటుంబ సభ్యుల మద్దతు కోరుతూ ఇరుగుపొరుగు వారిని జనసేనకి ఓటు వేయా లని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్ని కలలో జనసేన ని ముందుండి నడిపిన గాంధీనగర్ వాసులకు అభినందనలు తెలిపా రు. చెత్త సేకరించే బండ్లు రెండు వారాలకు ఒకసారి వస్తున్నాయని, డ్రైనేజి కాలవలు వ్యర్థాలతో పొంగి పొర్లుతున్నాయి. ప్రజాధనంతో నిర్మించిన పార్కు నిర్వహణ లోపంతో పాడు బడిపోతోం దన్నారు. ఒక్కసారి ప్రభుత్వ పథకాలు ఎత్తి వేస్తే ఎన్ని అర్జీల పత్రాలు చూపినా మళ్లీ తిరిగి ఇచ్చే పరిస్థితి లేదన్నారు. వైసిపి వైఫల్యాలకు గురైన ప్రజలు ఆలోచించి ఈ సారి మూడవ ప్రత్యామ్నాయానికి అవకాశం ఇవ్వాలని జనసేన గాజు గ్లాసుకి అవకాశం ఇస్తే జనసేన నాయకులు అభివృద్ధి పథంలో నడిపి స్తారన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు పని చేసే తమ నాయకులు ప్రజలకు సుపరి పాలన అందిస్తారని తెలిపారు. 29వ డివిజన్లో జరిగిన ఈ డోర్ టు డోర్ కాంపిటీ న్‌లో కిషోర్ తో పాటు ఖలీల్ భాయ్, నారాయణ, భాను, ఇంతియాజ్, ప్రశాం త్ గౌడ్, ప్రసన్న, హేమచంద్ర యాదవ్, అలేక్ ,మౌనిష్ తరుణ్ పాల్గొన్నారు.

ప్రమాద బాధితుడు సిద్దార్థ మృతి

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని గుంటూరు ఎలు గోను మధ్యలో హైవేరోడ్డు పై శనివారం బైక్ ను ఇన్నోవా వాహనం అతివేగంతో ఢీ కొట్టిన సంఘటన విదితమే.. బైక్ లో వస్తున్న గుండవోలు గ్రామానికి చెందిన గంగోడి ప్రతాప్, కూతురు వైష్ణవి, కుమారుడు సిద్దార్థలు వస్తుండగా ప్రమాదంలో తండ్రి కూతురు స్పాట్ లో చని పోగా గాయపడి నెల్లూరు ఆస్పత్రి లో చికిత్స పొందుతున్న గంగోడి సిద్దార్థ (9) ఆదివారం మృతి చెందాడు. దీంతో ప్రమాదంలో మొత్తం ముగ్గురు మృతి చెందారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రెండు వాహనాలు ఢీ- ఏడుగురికి గాయాలు

విశాలాంధ్ర -నెల్లూరు: నెల్లూరు జిల్లా రాపూ రు మండలంలోని పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి క్రాస్ రోడ్డు వద్ద ఆగి ఉన్న ఇనోవా కారును కలువాయి నుండి వస్తున్న టమోటా కూరగాయల టాటా ఏసీ బులోరా వెనక భాగం నుండి ఢీకొంది. దీంతో ఆ కారులో ఉన్న ఏడుగురికి తీవ్ర గాయాలు కావ డంతో రాపూరు ప్రభుత్వ ఆసుపత్రికి అంబు లెన్స్ లో తరలించారు. ఈ ఏడుగురి లో ఇద్దరకు కాల్ ఫ్రాక్చర్ కావడంతో మెరుగైన వైద్యం కోసం గూడూరు హాస్పిటల్ కు తరలించినట్టు సమాచారం.

పాసు పుస్తకాలపై జగన్‌మోహన్ రెడ్డి చిత్రాన్ని తొలగించాలి: బిజెపి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రైతు పాసు పుస్తకాలపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రాన్ని తొలగించాలని బిజెపి మూలపేట మండల సమావేశం తీర్మానించింది. వైఎస్ఆర్ జగన్ అన్న శాశ్వత భూహక్కు బూరక్ష పథకం పేరుతో రైతులకు ఇస్తున్న పాస్ పుస్తకాలపై రాష్ట్ర ప్రభుత్వ చిహ్నాన్ని మాత్రమే ముద్రించాలని సమావేశం అభిప్రాయ పడింది. తాత ముత్తాతల నుండి వారసత్వంగా వస్తున్న రైతుల భూములకు పాసు పుస్తకాలపై రైతుల ఫోటోలు ఉండాలని రైతులు కోరుకుంటున్నారు. రైతుల అభ్యంత రాలను అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని జగన్ వ్యక్తిగత ఫోటోలు తొలగించి రాష్ట్ర ప్రభుత్వం అధికారిక చిహ్నాన్ని మాత్రమే ఉంచాలని సమావేశంలో నేతలు పేర్కొన్నారు. నూతనంగా నిర్మించిన పట్టణ ఆరోగ్య కేంద్రాలు కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ నిధులతో ఏర్పాటు చేసినవి .వీటి మీద జగన్మోహన్ రెడ్డి చిత్రపటమే కాకుండా ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటాన్ని కూడా ఉంచాలని సమావేశం డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో బిజెపి నేతలు మిడతల రమేష్. పునమల్లిరామకృష్ణ .మువ్వల రాంబాబు. వీర రాఘవులు . సిరివెళ్లచంద్ర .ప్రభాకర్ భగవాన్ సింగ్ కల్లు భాస్కర్ పాల్గొన్నారు.

కలుపు మొక్కలు వెళ్లిపోతే పోయేదేమీ లేదు..

- విశ్వాస ఘాతకుడు, నమ్మక ద్రోహి కోటంరెడ్డి
- దమ్ము, ధైర్యం ఉంటే ఆ ఆడియో క్లిప్ విచారణ ఏజెన్సీలకివ్వాలి
- జగన్ బీఫామ్ ఇవ్వకపోతే నీ స్థానం ఎక్కడ..?
- కోటంరెడ్డికి మంత్రి కాకాణి సవాల్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: 'అబద్ధాలు చెప్పడంలో శ్రీధర్ రెడ్డిని మించిన వాడు లేడు..శ్రీధర్‌రెడ్డి వెళ్లడం వల్ల పార్టీకి పట్టిన పీడ, దరిద్రం పోయింది..సజ్జలపై చేసిన ఆరోపణలపై దేవుని వద్ద ప్రమాణానికి సిద్ధమా? విశ్వాస ఘాతకుడు కోటంరెడ్డి తల్లిపాలు తాగి రొమ్ము గుద్దినట్లు..ఒక పార్టీలో గెలిచి వేరే పార్టీలోకి వెళ్లే విశ్వాస ఘాతకుడు, నమ్మక ద్రోహి అయిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గురించి మాట్లాడాల్సిన పరిస్థితి ఏర్పడింది. పెద్ద గొంతు వేసుకుని శ్రీధర్ రెడ్డి మాట్లాడితే ఇక్కడ ఎవరూ భయపడరు..రెండు సార్లు ఎమ్మెల్యేగా జగన్మోహన్‌రెడ్డి అవకాశం ఇచ్చారు..నువ్వు సున్నా..ఒకటి అనే జగన్ పక్కన ఉన్నందు వల్లే నీకు విలువ వచ్చింది.. నేను ఎప్పుడో చెప్పాను..కోటంరెడ్డి చేసే ఆరోపణలు పసలేనివి..చేతనైతే, నీ దగ్గర ఉన్న ఆడియో క్లిప్‌పై విచారణ చేయించు..ట్యాపింగ్ అనేదానికి నీ దగ్గర ఆధారాలు ఏమున్నాయి..? నువ్వు కోర్టుకు వెళ్లి, కేంద్ర ప్రభుత్వం వద్దకు వెళ్లి విచారణ చేయించుకోవచ్చు..ఆ సాక్ష్యం ఏ ఏజెన్సీ దగ్గర పెట్టాలో అక్కడ పెట్టు.. వాస్తవ మేమిటో నిగ్గు తేలుతుంది..శ్రీధర్‌రెడ్డి లాంటి వాడు పార్టీ నుంచి వెళ్లినంత మాత్రాన వైసీపీకి పోయేదేమీ లేదు. పార్టీకి పట్టిన పీడ, దరిద్రం పోయింది..ఇప్పుడు టీడీపీకి ఆ దరిద్రం పట్టింది..ఆయన టీడీపీలో చేరడం వల్ల నెల్లూరు జిల్లాలో టీడీపీ కుప్పకూలి పోయింది.. అనే వార్తలు మనం ముస్ముందు వినబోతున్నాం.. ఇక్కడ వైసీపీలో హౌస్ ఫుల్‌గా ఉంది..టీడీపీకి ఖాళీగా ఉందని అక్కడకు వెళుతున్నారు..జగన్మోహన్ రెడ్డి నీకు బీ-ఫామ్ ఇవ్వకపోతే నువ్వు జన్మలో శాసనసభ్యుడివి అయ్యుండేవాడి వా..? ఆర్థికంగా ఈ స్థాయికి ఎదిగి ఉండేవాడివా..?కార్పొరేటర్ల ఇంటికి వెళ్లి వాళ్లపై దౌర్జన్యం చేస్తావా.? నువ్వు తప్పుచేస్తే కేసులు పెట్ట రా..?నువ్వేమన్నా మొనగాడివా.. చట్టానికి అతీతుడివా.. తప్పు చేస్తే కేసులు పెట్టకుండా ఉండటానికి..? నమ్మకం లేని చోట ఉండలేను అంటున్నావ్..అసలు నీకు నమ్మకం లేదని పద వు లు ఇవ్వలేదని వెళ్లి పోయావ్..నీకు టిక్కెట్ ఇవ్వడమే గొప్ప..' అన్నారు. 'టిక్కెట్ రాని వాళ్లు ఒక్కొక్కరు ఒక్కో రకంగా మాట్లాడతారు..వారికి రాజకీయ పునరావాసం కావాలి.. ఎవరు ఎన్ని మాట్లాడినా...జగన్ ఇచ్చిన బీ-ఫామ్ మీద గెలిచి, వెళుతున్న వారికి నేను పదే పదే ఒకటే చెప్తున్నా..2024లో నెల్లూరు జిల్లాలో వైసీపీ మళ్లీ 100 శాతం స్థానాలు గెలుచుకుంటుంది. ఇప్పుడు మాట్లాడే వారి పరిస్థితి అప్పుడు ఎలా ఉంటుందో ఆరోజు మళ్ళీ మాట్లా దు కుందాం..' అన్నారు. ప్రజల్లో టీడీపీ లేదు..రాబోయే ఎన్నికల్లో వైసీపీవిజయ దుందుభి మోగిస్తుంది' అన్నారు.

మేయర్ వెళ్లినంత మాత్రాన ఏమవుతుంది..?

'ఆనాడు 23 మంది పార్టీని వీడి వెళ్లినప్పుడే మా నాయకుడు బెదరలేదు.. రెండు, మూడు కలుపు మొక్కలను తీసేసినంత మాత్రాన ఏమీకాదు. వేరిపారేయాల్సిన వాళ్లు ముందుగానే తెలుసుకుని పలాయనం చిత్తగిస్తున్నారు. శ్రీధర్‌రెడ్డి నోటి వెంటనిజం వస్తే ఒట్టు...నెల్లూరు జిల్లాలో శ్రీధర్ రెడ్డి గురించి ఎవర్ని అడిగినా చెప్తారు.. అబద్ధాలను అద్భుతంగా చెప్పగలడు..' అని అన్నారు. 'శ్రీధర్ రెడ్డి ముఖం చూసి నేను వైసీపీలోకి రాలేదు... జగన్మోహన్‌రెడ్డి నాయకత్వం చూసి వచ్చాను..జగన్ కాంగ్రెస్‌ని వీడి వచ్చిన రోజే నేను ఆయన వెంట నడవాలని నిర్ణయించుకున్నా..' అన్నారు.